మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర    సంపుటి : 08    సంచిక : 188    బుధవారం    07 - 01 - 2026    పేజీలు: 8    వెల: 4

**బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గం ఎన్నిక**

3లో..





## సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరిక

- తీవ్రమైన దగ్గుతో సర్ గంగా రామ్ హాస్పిటల్‌లో అడ్మిట్
- ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడి
- ఢిల్లీ కాలుష్యం ప్రభావమే కారణమన్న అంచనా

మన గళం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మరోసారి ఆసుపత్రిలో చేరారు. తీవ్రమైన దగ్గుతో ఆమె ఢిల్లీలోని సర్ గంగా రామ్ హాస్పిటల్ లో సోమవారం సాయంత్రం అడ్మిట్ అయినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా వెల్లడించింది. ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని, ఛాతీ వైద్యుల

2 లో..

## 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై ఆసక్తికర చర్చ

- ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో మార్పు ఉంటుందా?
- వారాంతంలో బడ్జెట్ కొత్తేమీ కాదన్న అధికారులు
- తుది నిర్ణయం కేబినెట్ కమిటీ చేతుల్లో



మన గళం, న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చ సాగుతోంది. 2017 నుంచి ప్రతి ఏడాది ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తున్నప్పటికీ, 2026లో ఫిబ్రవరి 1 ఆదివారం రావడంతో బడ్జెట్ తేదీ మారుతుందా? లేక అదే రోజున ప్రవేశపెడతారా? అన్న అంశంపై సందిగ్ధత నెలకొంది. కొన్ని వర్గాలు బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి.అయితే వారాంతంలో బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కాదని అధికారులు గుర్తు చేస్తున్నారు. 2025లో శనివారం రోజున బడ్జెట్ ప్రవేశపెట్టగా, అంతకుముందు దివంగత ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2015

2 లో..



## కాశీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు

- బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన అధికారులు
- మవూ స్టేషన్‌లో రైలు నిలిపి విస్తృత తనిఖీలు
- చివరికి తప్పుడు బెదిరింపేనని నిర్ధారణ

మన గళం డెస్క్ : ఇటీవల కాలంలో విమానాలు, రైళ్లు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో బాంబులు పెట్టామని బెదిరించే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో మరో బెదిరింపు మెయిల్ వెలుగులోకి వచ్చింది. కాశీ ఎక్స్‌ప్రెస్ రైలులో బాంబులు పెట్టామని గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్ ద్వారా బెదిరించారు. దీంతో భద్రతా యంత్రాంగం

2 లో..

# అటవీ, పర్యావరణ ప్రాజెక్టులపై సమీక్ష

- గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై చర్చ
- 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యానికి చర్యలు
- వెలగపూడి సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం





మన గళం, వెలగపూడి : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీపర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ వెలగపూడిలోని సచివాలయం రెండో బ్లాక్‌లో అటవీశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అటవీ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న కీలక ప్రాజెక్టుల పురోగతిని ఈ సమావేశంలో సమీక్షించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు అమలు, రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం గ్రీన్ కవర్ సాధించే దిశగా చేపడుతున్న చర్యలపై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. అటవీ విస్తీర్ణాన్ని పెంచడంలో శాఖల సమన్వయం కీలకమని పేర్కొంటూ, లక్ష్యాల సాధనకు వేగం పెంచాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సవాళ్లు, పరిష్కార మార్గాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ సమతుల్యత, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ చలపతిరావు, అడిషనల్ పీసీసీఎఫ్ శాంతిప్రియా పాండేతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రాన్ని పచ్చదనంతో ముందుకు నడిపే లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు.



## మహిళల రక్షణకు మరింత బలోపేతం

- ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సునీతా కృష్ణన్‌తో భేటీ
- సెక్సువల్ అఫెండర్స్ రిజిస్ట్రీలు, వన్ స్టాప్ క్రైసిస్ సెంటర్లపై చర్చ
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

మన గళం, అమరావతి : మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర సచివాలయంలో హోం శాఖ మంత్రి అనిత పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సునీతా కృష్ణన్తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల

2 లో..

## మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకులు సాధించాలి

- పది కీలక పారామీటర్లలో ఉత్తమ పనితీరు కనబర్చాలి
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



మనగళం, నంద్యాల : జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో పరిశుభ్రమైన, ఆరోగ్య కరమైన వాతావరణాన్ని కల్పించి ప్రజలు స్వచ్ఛ మైన గాలి పీల్చుతూ ఆహ్లాదకర జీవనం గడిపేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సి పల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వచ్ఛ సర్వేక్షణ2025లో భాగంగా నిర్దేశించిన 10 కీలక పారామీటర్లపై మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష

2 లో..

# బీజేపీ అభివృద్ధికి కృషి చేయాలి

## ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర

మనగళం, కర్నూలు సిటీ : భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో కృషి చేయాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ ( ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర పిలుపునిచ్చారు. కర్నూలులో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర..... నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీకి ఓబీసీలే కీలకమన్నారు. మొదటి నుంచి పార్టీకి వెన్నుదన్నుగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. గ్రామస్థాయి నుంచి బీజేపీ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు ఓబీసీ మోర్చా భవిష్యత్తులో సమష్టి నిర్ణయాలు తీసుకొని దేశ అభివృద్ధికి, భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు కష్టపడి పని చేయాలని చెప్పారు. గ్రామస్థాయిలోనూ పర్యటించి ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం కర్నూలు జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.



కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ మురళీ నాయుడు, రాష్ట్ర నాయకులు బంగారయ్య తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరిక



పర్యవేక్షణలో చికిత్స అందుతున్నట్లు సమాచారం. వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని వర్గాలు తెలిపాయి. ఢిల్లీ నగరంలో ఇటీవల తీవ్రంగా పెరిగిన వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఆరోగ్య సమస్య తలెత్తినట్లు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా కాలుష్య ప్రభావంతో దగ్గు తీవ్రత పెరిగినట్లు వైద్యులు భావిస్తున్నారని సమాచారం. సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ నేతలు, శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. అవసరమైనంతకాలం వైద్యుల పర్యవేక్షణలో ఆమెను ఉంచే అవకాశం ఉందని వర్గాలు పేర్కొన్నాయి.

## 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై ఆసక్తికర చర్చ

ఫిబ్రవరి 28 (శనివారం), 2016 ఫిబ్రవరి 28 (ఆదివారం) తేదీల్లో బడ్జెట్‌ను సమర్పించారు. పార్లమెంటరీ సంప్రదాయాల ప్రకారం అవసరమైతే ఆదివారం కూడా బడ్జెట్ ప్రవేశపెట్టే వెసులుబాటు ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ అంశంపై సరైన సమయంలో పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. సంప్రదాయం, పరిపాలనా సౌలభ్యం రెండింటినీ సమన్వయం చేస్తూ నిర్ణయం ఉంటుందని ఆయన తెలిపారు. 2017కు ముందు కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి పనిదినాన ప్రవేశపెట్టేవారని, దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమై కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తర్వాత కూడా ఖర్చుల కోసం 'ఓట్ ఆన్ అకౌంట్' అవసరం వచ్చేదని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఈ జాప్యాన్ని నివారించేందుకే 2017లో అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. ఈ నేపథ్యంలో 2026 బడ్జెట్ తేదీపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

## కాశీ ఎక్స్‌ప్రెస్‌కు బాంబు బెదిరింపు



అప్రమత్తమైంది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు కాశీ ఎక్స్‌ప్రెస్ రైలును మవూ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. ప్రయాణికులను అప్రమత్తం చేసి రైలులో సమగ్ర తనిఖీలు చేపట్టారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. స్థానిక పోలీసులు, ఆర్పీఎఫ్, జీఆర్పీ బృందాలు రంగంలోకి దిగి బోగీలన్నింటినీ, సామాన్లను క్షుణ్ణంగా తనిఖీ చేశాయి. ప్లాట్‌ఫారమ్ పరిసరాల్లోనూ భద్రతను కట్టుదిట్టం చేశారు. కొంతసేపు రైల్వే స్టేషన్‌లో ఉద్రిక్తత నెలకొంది. తనిఖీల అనంతరం రైలులో ఎలాంటి బాంబులు లేవని అధికారులు నిర్ధారించారు. దీంతో ప్రయాణికులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, బెదిరింపు మెయిల్ పంపిన ఆకతాయిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇలాంటి తప్పుడు బెదిరింపులు ప్రజల్లో భయాందోళనలకు దారి తీస్తున్నాయని, కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకులు సాధించాలి

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణలో జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకులు సాధించేలా లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా క్రింది పది పారామీటర్లలో ప్రతి మున్సిపాలిటీ ఉత్తమ పనితీరు కనబర్చాలని ఆదేశించారు. కనిపించే పరిశుభ్రత, రహదారులు, మార్కెట్లు, బస్టాండ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా కనిపించేలా రోజువారీ పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. వ్యర్థాల విభజన, సేకరణ, రవాణా, ఇంటింటి నుంచి తడిపొడి చెత్తను వేరు చేసి సేకరించి శాస్త్రీయంగా రవాణా చేయాలని సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, చెత్త ప్రాసెసింగ్ యూనిట్ల సమర్థ నిర్వహణ ద్వారా డంపింగ్ యార్డుల సమస్యను తగ్గించాలని చెప్పారు. పారిశుద్ధ్యానికి ప్రాప్యత, ప్రతి కుటుంబానికి మరుగుదొడ్ల సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలి. వాడిన నీటి నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ ద్వారా మురుగు నీరు రోడ్లపై నిల్వ కాకుండా చూడాలి. డీస్లడ్జింగ్ సేవల యాంత్రీకరణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రతను యాంత్రీకృత పద్ధతుల్లో నిర్వహించాలన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. పర్యావరణ వ్యవస్థ బలోపేతం, సంస్థాగత ప్రమాణాలు, మున్సిపల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల సంపూర్ణ సంక్షేమం, కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. పౌరుల అభిప్రాయం, ఫిర్యాదుల పరిష్కారం – స్వచ్ఛ సర్వేక్షణ, అన్నా క్యాంటీన్, మున్సిపల్ సేవలపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించి వేగంగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకింగ్లో ప్రజాభిప్రాయానికి కీలక ప్రాధాన్యం ఉన్నందున, ప్రజలకు మెరుగైన మున్సిపల్




సేవలు అందించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి కొరత తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికతో త్రాగునీటి వసతులు కల్పించాలన్నారు. తాము చేస్తున్న పనులు అధిక సంఖ్యలో ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. అలాగే సర్కులర్ ఎకానమీ దిశగా పిఎం సూర్య ఘర్ పథకంపై ప్రత్యేక ఫోకస్ పెట్టి, సౌరశక్తి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. నిర్దేశించిన ప్రమాణాల మేరకు స్వచ్ఛ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకింగ్లో జిల్లా ముందంజలో నిలిపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా మెప్మా కార్యక్రమాల ద్వారా మహిళలకు జీవనోపాధి అవకాశాలు పెంచాలని, ఈ రంగంలో జిల్లా ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న నేపథ్యంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల, డోన్, నందికొట్కూరు, బేతంచెర్ల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్లు శేషన్న, ప్రసాద్ గౌడ్, వెంకట్రామిరెడ్డి, హరిప్రసాద్, కిషోర్, రమేష్ బాబు లతో పాటు మెప్మా పిడి వెంకట దాసు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు మరింత బలోపేతం


భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. పోలీస్ స్టేషన్లలో సెక్సువల్ అఫెండర్స్ రిజిస్ట్రీలు ఏర్పాటు చేయడం, లైంగిక దాడుల బాధితుల కోసం వన్ స్టాప్ క్రైసిస్ సెంటర్లను విస్తరించడం వంటి అంశాలపై సమగ్రంగా మాట్లాడారు. బాధితులకు తక్షణ సహాయం, న్యాయ పరిరక్షణ అందేలా వ్యవస్థలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సునీతా కృష్ణన్ ప్రశంసించడం సంతోషాన్ని ఇచ్చిందని మంత్రి అనిత తెలిపారు. మహిళల భద్రతపై ప్రజ్వల ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. సునీతా కృష్ణన్ సూచనలు, ఆలోచనలను పరిగణనలోకి తీసుకొని మహిళల రక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని మంత్రి అనిత హామీ ఇచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మహిళలకు భద్రత, ధైర్యం కల్పించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.



# పరకామణి కేసులో పోలీసులపై క్రిమినల్ చర్యలు

**- కీలక వ్యాఖ్యలు చేసిన ఏపీ హైకోర్టు - సీఐడీ, ఏసీబీ దర్యాప్తుకు ఆదేశాలు - టీటీడీ లెక్కింపుపై పలు ప్రశ్నలు**

మన గళం, అమరావతి : తిరుమల పరకామణి కేసు విచారణలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తు విషయంలో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీలను ఆదేశిస్తూ స్పష్టమైన సూచనలు చేసింది. నిందితులతో కొందరు పోలీసు అధికారులు చేతులు కలిపినట్లు సీఐడీ సమర్పించిన నివేదికలో స్పష్టంగా ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. సీఐడీ, ఏసీబీ దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై కూడా విచారణ కొనసాగించవచ్చని కోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో కానుకల లెక్కింపు అంశంలో టేబుళ్ల ఏర్పాటు, లెక్కింపు విధానం స్పష్టంగా లేకపోవడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. లెక్కింపునకు లుంగీలు ధరించి రావడం వంటి అంశాలకు బదులుగా ప్రత్యామ్నాయ విధానాన్ని ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించింది. టేబుళ్ల ఏర్పాటు, పర్యవేక్షణపై పూర్తి వివరాలు నివేదికలో లేవని కోర్టు పేర్కొంది. ఈ అంశాలపై టీటీడీ ఈవోతో చర్చించి పూర్తి వివరాలు కోర్టు ముందు ఉంచుతామని తిరుమల తిరుపతి




దేవస్థానం తరఫు న్యాయవాది తెలిపారు. కేసులో ప్రమేయం ఉన్న వారిపై శాఖాపరమైన చర్యలు అవసరమని హైకోర్టు మరోసారి స్పష్టం చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది.

# మారిషస్ అధ్యక్షుడికి గన్నవరంలో ఘన వీడ్కోలు

**– ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా రాష్ట్ర పర్యటన – గన్నవరం విమానాశ్రయంలో అధికారిక వీడ్కోలు కార్యక్రమం**

మన గళం, అమరావతి : ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతిథిగా విచ్చేసిన మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షులు ధర్మబీర్ గోకుల్ మూడు రోజుల పాటు రాష్ట్రంలోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పర్యటించారు. అనంతరం మంగళవారం ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి తిరుపతికి బయలుదేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కందుల దుర్గేష్ గన్నవరం విమానాశ్రయంలో అధ్యక్షుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. విమానాశ్రయ రిజర్వ్ లాంజ్‌లో గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజుతో కలిసి మారిషస్ అధ్యక్షులతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. ప్రపంచ తెలుగు మహాసభలు, తెలుగు ప్రజల సాంస్కృతిక వారసత్వం, రెండు దేశాల మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాలపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు గుర్తుగా గౌరవ మారిషస్ అధ్యక్షులకు జ్ఞాపికను మంత్రి కందుల దుర్గేష్ అందజేశారు. రాష్ట్రానికి ఆయన పర్యటన ఎంతో స్మరణీయమని, తెలుగు సంస్కృతిపై చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో తెలుగు భాష, సంస్కృతికి మరింత గుర్తింపు లభించిందని, మారిషస్ వంటి దేశాల భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి మరింత గౌరవాన్ని తీసుకొచ్చిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గం ఎన్నిక




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు మంగళవారం కర్నూలు నగరంలో జరిగిన సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన క్రియాశీలక నాయకులకు ఈ కమిటీలో చోటు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఉపాధ్యక్షులుగా డి. మస్తాన్ బీ (కోడుమూరు), పి. తేజరాం (కర్నూలు), జి.టి. సురేంద్ర ప్రసాద్ (ఆదోని), నల్లగొని శ్రీరాంకోటి రెడ్డి (మంత్రాలయం) ని ఆయన ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా కె.పి. మంజునాథ్ (కర్నూలు),కె.పి. మధిలేటి యాదవ్ (పాణ్యం)ను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా వి. విజయ్ కుమార్ (కర్నూలు), నగరి అశోక్ కుమార్ (కోడుమూరు), కట్టుబడి రఘునాథ్ (కర్నూలు), ఉప్పర బసవరాజు (మంత్రాలయం),కె. సోమేశ్వర ఆచారి (పాణ్యం)ని ప్రకటించారు. అదేవిధంగా కోశాధికారిగా జి. పులికొండ (కోడుమూరు), సోషల్ మీడియా కన్వీనర్: కె. మధు కుమార్ (కోడుమూరు), ఐటీ సెల్ కన్వీనర్ గా కనికె శంకర్ (కోడుమూరు), ఐటీ సెల్ కో-కన్వీనర్ గా మంగలి రంగస్వామి (కోడుమూరు)ని ఎంపిక చేశారు. మీడియా కన్వీనర్ గా పి. నాగేంద్రుడు (పాణ్యం), మీడియా కో-కన్వీనర్ గా సాపరే గోవిందరాజు (కర్నూలు)ను ప్రకటించారు. ఈ.సీ. సభ్యులు (కార్యవర్గ సభ్యులు)గా జే. బోయ నారాయణ, దర్గస్వామి, రమణ, చైనా బాబు, హుసేన్, బి. ఓబులేష్ నాయుడు, గౌల పాండురంగ, పూజారి గోవిందరాజు, కె. చంద్రశేఖర్, మిస్కిన్ సేను, చాకలి నాగరాజు, షణ్ముఖ ఆచారి, వాల్మీకి లోకేష్, బి. బుజ్జి, దాసరి నరసింహులు, రంగయ్య, భాస్కర్ తదితరులు నియమనించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయుడు మాట్లాడుతూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారంలోనూ నూతన కార్యవర్గం చురుగ్గా పని చేయాలని పిలుపునిచ్చారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నూతనంగా ఎన్నికైన సభ్యులు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




# మోసపూరిత కాల్స్‌లతో అప్రమత్తంగా ఉండాలి

**- నగర ప్రజలకు కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరిక**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ఫోన్ చేసి ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ బకాయిలు ఉన్నాయని చెబుతూ ఫోన్ పే చేయాలంటూ మోసపూరిత కాల్స్ చేస్తున్న అజ్ఞాత వ్యక్తుల పట్ల నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కర్నూలు నగర పరిధిలో ప్రజలకు కొందరు వ్యక్తులు.... మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతున్నానని చెప్పి, ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిల పేరుతో యుపిఐ ద్వారా డబ్బులు చెల్లించాలంటూ మోసం చేస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చిందన్నారు. నగరపాలక సంస్థ తరపున ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత ఫోన్ కాల్స్ ద్వారా పన్నులు లేదా ఇతర చెల్లింపులు అడగబోమని కమిషనర్ స్పష్టం చేశారు. పన్నుల వసూలు కోసం నగరపాలక సంస్థకు సంబంధించిన ఏ యుపిఐ ప్లాట్‌ఫాం లేదని తెలిపారు. ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే ప్రజలు నమ్మకుండా వెంటనే కాల్ కట్ చేయాలని, ఫోన్ పే లేదా ఇతర ఆన్‌లైన్ చెల్లింపులు చేయరాదని సూచించారు. ఇటువంటి మోసాలకు గురైన వారు లేదా అనుమానాస్పద కాల్స్ వచ్చినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అలాగే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతానికి సహకరించాలి

**- కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల సహకారం అత్యంత కీలకమని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ అనేది ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి సవరించే ప్రత్యేక ప్రక్రియగా ఆర్వో వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చేయడం, మరణించిన వ్యక్తులు, డూప్లికేట్ పేర్లు తొలగించడం, చిరునామా మారిన ఓటర్ల వివరాలు సరిచేయడం, కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్చడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజల్లో ఏర్పడే సందేహాలు, అపోహలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహా సూచనలతో నివృత్తి చేసి, ఎన్నికల సంఘం అందించిన అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమన్వయంతో ప్రచారం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటిపిలు అడగరని, గుర్తింపు కార్డుతోనే ఇంటింటికీ వచ్చి ధృవీకరణ చేపడతారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ కే.వి.సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ ధనుంజయ, ఎస్ఈ రమణ మూర్తి, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు స్వచ్ఛతపై అవగాహన అవసరం

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : చిన్న వయసులో నుంచే విద్యతో పాటు స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరిగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల ప్రజా ప్రదేశాలు మలినమవుతాయని, చెత్తబుట్టల సరైన వినియోగం ద్వారా రహదారులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు. తడి చెత్తకు ఆకుపచ్చ బిన్, పొడి చెత్తకు నీలం బిన్, ప్రమాదకర చెత్తకు ఎరుపు బిన్ వినియోగం వల్ల చెత్త నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుందని వివరించారు. ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి దీర్ఘకాలిక నష్టం జరుగుతుందని, డ్రైనేజీలు మూసుకుపోయి వరదల సమస్య తలెత్తుతుందని, జంతువులు, నేల నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ సంచుల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని, అవి మన్నికగా ఉండటంతో పాటు పునర్వినియోగానికి అనుకూలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, కార్యదర్శి నాగరాజు, ప్రిన్సిపాల్ కే.స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ రేణుక రెడ్డి, ఉపాధ్యాయులు, సుబ్బలక్ష్మి, మల్లేశ్వరి, మహేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలు చక్కగా పనిచేయాలి

**- వందశాతం ఉత్తీర్ణత సాధించాలి - బీసీ వెల్ఫేర్ ఎక్స్ అఫీషియో కార్యదర్శి సత్య నారాయణ**




మనగళం, కర్నూలు సిటీ : సంక్షేమ వసతి గృహాలు చక్కగా పనిచేయాలని, వార్డెన్ లు విద్యార్థుల చదువు , ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని బీసీ వెల్ఫేర్ శాఖ ఎక్స్-అఫీషియో కార్యదర్శి ఎస్.సత్య నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం సునయన ఆడిటోరియం లో అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల హెచ్‌డబ్ల్యూఓలు, ఏబీసీడబ్ల్యూఓలు, డీబీసీడబ్ల్యూఈఓలు, ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ ప్రిన్సిపాళ్లకు ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు సీఎం చంద్రబాబు ఆశించిన విధంగా చక్కగా పనిచేయాలన్నారు. స్టడీ అవర్స్ ను 100 రోజులు పూర్తిగా వినియోగించుకొని, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఉద్యోగం చేసే ప్రదేశం లో నివాసం ఉండాలన్నారు. పేరెంట్స్, టీచర్స్, వార్డెన్స్ తో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులకు సమస్యలు లేకుండా పరిష్కరించాలని సెక్రెటరీ ఆదేశించారు. ఐ వీ ఆర్ ఎస్ ద్వారా వచ్చే ఫీడ్బ్యాక్ మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా పని చేయాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. పాజిటివ్ పబ్లిక్ పెర్ఫార్మెన్స్ రిపోర్టులో నాలుగు జిల్లాలు మంచి స్థానం సాధించాలని ఆదేశించారు. సీ- గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను ఏ- గ్రేడ్ కి తీసుకొని రావాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ హాస్టల్స్ సెక్రటరీ మాధవి లత మాట్లాడుతూ మీ పరిధిలోని హాస్టల్లో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, మంచి ఆహారం అందించాలని , పరిశుభ్రంగా ఉండే చర్యలు చేపట్టాలని తెలిపారు. క్రింది స్థాయిలో ఉన్న విద్యార్థులను బాగా చదివేలాగా చర్యలు తీసుకోవాలని, పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో వంద ఉత్తీర్ణత సాధించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు జిల్లాలలో ఉత్తీర్ణత శాతం బాగా పెరగాలని , అధికారులు పిల్లల చదువుకునే సమయంలో వసతి గృహాలలో పర్యవేక్షణ జరపాలని, వారి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు సైక్రియాటిస్ట్ సలీం బాషా విద్యార్థులకు విద్యపై ఆసక్తి కలిగించే చర్యలు ఏ విధంగా తీసుకోవాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, నాలుగు జిల్లాల బీసీ వెల్ఫేర్ అధికారులు ప్రసూన కర్నూలు, కుష్బూ కొఠారి అనంతపురం, జగ్గయ్య నంద్యాల, రాజేంద్ర కుమార్ రెడ్డి సత్యసాయి, మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, సహాయ బీసీ వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.


# ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన వైసీపీ నాయకులు



మనగళం, కర్నూలు సిటీ : పోతిరెడ్డిపాడు వద్ద నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వైసీపీ నాయకులు పరిశీలించింది. వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, కల్పలతరెడ్డి, సమన్వయ కర్త దారా సుధీర్ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి సీఎం చంద్రబాబు తీరుపై మండి పడ్డారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు దగ్గర రాయలసీమ ఎత్తిపోతుల పథకానికి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి రాయలసీమ ప్రాంతానికి 40వేల క్యూసెక్కుల నీటిని ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సీమ ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చారన్నారు. శ్రీశైలంలో 841 టీఎంసీలు ఉంటే తప్ప వాడుకోవడానికి నీటిని వాడుకునే అవకాశం లేనప్పుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 800 అడుగులు ఉన్నపుడు కూడా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని వాడుకొనే అవకాశాన్ని రాయలసీమ ఎత్తిపోతల ద్వారా కల్పించారని గుర్తు చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డికి పేరు వస్తుందని ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా నిలిపి వేశారని ఆరోపించారు. గ్రీన్ ట్రిబునల్ సాకు చెప్పి ప్రాజెక్ట్ ను నిలిపివేసి రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు నాయుడు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డాడు. తాను రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ను నిలిపి వేశాను అని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేసి రోజులు గడుస్తున్నా ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పందించకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు స్పందించి రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ప్రకటన చేయాలని, లేకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామని కాటసాని హెచ్చరించారు.

## సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కోడుమూరు ఎంపీడీవో





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం లో మంగళవారం సచివాలయాలను కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు ఆకస్మికంగా తనిఖీ చేశారు సచివాలయాల్లో సిబ్బంది చేయవలసినటువంటి ప్రతి సర్వేను కూడా పెండింగ్ లేకుండా చేయాలని ఈ సందర్భంగా సిబ్బందిని ఆదేశించారు అందులో భాగంగా కోడుమూరు మండల పరిషత్ ఆవరణంలో ఉన్నటువంటి సచివాలయం ఐదింటిని సందర్శించి అక్కడ పనిచేస్తున్నటువంటి సిబ్బందికి ఆధార్ సెంటర్ ను నిర్వహిస్తున్న విధానం పై పర్యవేక్షణ చేస్తూ ప్రజలందరూ కూడా ఫింగర్ ప్రింట్స్ అప్డేషన్ ఫోటో అప్డేషన్ మొబైల్ నెంబర్ అప్డేషన్ అడ్రస్ చేంజ్ ఆధార్ లో ఎటువంటి కరెక్షన్స్ అయినా చేయడానికి అవకాశం కలదు కాబట్టి మండలంలో వివిధ సచివాలయంలో ఆధార్ సెంటర్స్ 9వ తారీకు వరకు స్పెషల్ క్యాంపు కండక్ట్ చేస్తున్నాము కాబట్టి ఆ స్పెషల్ క్యాంపు లో ప్రజలందరు కూడా ఆధార్ సర్వీసెస్ను వినియోగించుకోవలసిందిగా ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా వర్కుర సచివాలయంలో సందర్శించి అక్కడ సచివాలయం సిబ్బంది అందరితో కూడా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రగతిపై చర్చించారు సర్వే ఎవరైతే ఇంకా మొదలు పెట్టలేదు వారందరూ కూడా ఇమిడియేట్ గా సర్వే మొదలుపెట్టి రాబోయే 15 రోజుల్లో వారి వారి క్లస్టర్లలో ఉన్నటువంటి పెండింగ్ అంతా కూడా కంప్లీట్ చేయవలసిందిగా ఆదేశించారు కావున ప్రజలందరూ కూడా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విషయంలో సచివాల సిబ్బందితో సహకరించవలసిందిగా ప్రజలందరినీ కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంక్యాంపుపీడీవో హనుమంతరావు మండల జివస్డబ్ల్యూఎస్ ఆఫీసర్ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## మధ్యాహ్నం భోజనంలో ఉపయోగించే ఫుడ్ గ్రైండ్స్ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి

మన గళం కోడుమూరు; కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుమూరు మరియు కేజీబీవీ కోడుమూరు లను ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి సందర్శించారు మధ్యాహ్నం భోజనంలో ఉపయోగించే ఫుడ్ గ్రైండ్స్ మొత్తాన్ని పరిశీలించారు మెనూ ప్రకారము పప్పు దినుసులు నూనెలు అన్నీ కూడా సక్రమంగా వాడాలని అక్కడి సిబ్బందికి వారు ఆదేశించారు ఈ తనిఖీ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం ఏడి నాగభూషణం, జి సి డి ఓ స్నేహలత, ఎంఈఓ 1 జే రామచంద్రుడు పాఠశాల హెడ్మాస్టర్ ఇంచార్జ్ శ్రీ నీలకంఠేశ్వర్ రెడ్డి కేజీబీవీ ప్రిన్సిపల్ శ్రీమతి గౌసియా మొదలగు అధికారులు పాల్గొన్నారు.



## స్వర్గస్తులైన సి పి యం. సీనియర్ నాయకులు కొత్తింటి గఫార్






మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక మోమీద్ వీధి నందు నివాసముంటున్న సి పి యం. సీనియర్ నాయకులు కొత్తింటి గఫార్ అనారోగ్య కారణంతో మంగళవారం ఉదయం స్వర్గస్తులయ్యారు వారిని స్మరించుకుంటూ వారు చేసినసేవలు మరువలేనివి కామ్రేడ్ గౌస్ దేశాయ్ ఈ సందర్భంగా తెలియజేశారు సిపిఎం పార్టీ కోడుమూరు సీనియర్ నాయకులు కామ్రేడ్ కొత్తింటి గఫార్ మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గౌస్ దేశాయ్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ 1978 నుండి చివరి ఊపిరి వరకు సిపిఎం పార్టీలో కొనసాగుతూ సిపిఎం పార్టీలో ప్రజలకు పార్టీకి ఎంతో సేవలు చేశారు డివైఎఫ్ఐ గా ఆయన ఉద్యమాలు ప్రారంభించి ఎంతోమందిని పార్టీ వైపుకు తీసుకురావడం జరిగింది అలాంటి వ్యక్తి 78 సంవత్సరాల వరకు పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు వారు భౌతికంగా మన ముందు లేకపోయినా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు ఇలాంటి వారు లేకపోవడం వల్ల సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు వారి భౌతిక కాయానికి జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని వారు ఐదు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు కొత్తింటి గఫార్ మరణ వార్త విన్న వెంటనే సిపిఎం పార్టీ జిల్లా కమిటీ మరియు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే రామకృష్ణ పార్టీ మండల కార్యదర్శి కే రాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు అనంతరం వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు వారి కుటుంబానికి ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని వారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు స్థానిక సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నరసింహమూర్తి టీ వీరన్న కటిక కరీం బాషా కనికె నాగిరెడ్డి మెట్ట షేక్షావలి కే లక్ష్మన్న దేవనకొండ పార్టీ కార్యదర్శి వీరశేఖర్ గూడూరు మండల పార్టీ కార్యదర్శి మోహన్ స్థానిక నాయకులు జిపి వీరన్న బుడ్డప్ప ప్యాలకుర్తి మద్దిలేటి గఫూర్ మియ వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

## వెల్ఫేర్ హాస్టల్స్ లో న్యాయ విజ్ఞాన సదస్సు



మనగళం, కర్నూలు సిటీ : జాతీయ యువ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మంగళవారం కర్నూలు కలెక్టరేట్ సమీపానున్న బీసీ, ఎస్టీ, ఎస్సీ హాస్టల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీల వెంకట శేషాద్రి మాట్లాడుతూ పిల్లలు వివేకానంద స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. కర్నూలు వివేకానంద అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరేష్ మాట్లాడుతూ వివేకానందుడు పిల్లలందరికీ ఆదర్శప్రాయం అని తెలిపారు. వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. అనంతరం పిల్లలతో వివేకానందుని స్ఫూర్తి మంత్రాన్ని పఠింపజేశారు. కర్నూలు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారదా మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పెళ్లి చేసుకుంటే బాలిక ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా గర్భవతి అయితే గర్భంలోనే శిశువు మరణించే అవకాశం ఉందన్నారు. ఒకవేళ జన్మించిన అంగవైకల్యం లేదా బుద్ధి మాంద్యంతో జన్మించే అవకాశం ఉందన్నారు. బాల్యవివాహాలు వ్యతిరేకించడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే ఎన్నో నష్టాలు ఉన్నాయని వివరించారు. బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞను పిల్లలతో చేపించారు. పిల్లలకు చట్టపరమైన సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, హాస్టల్స్ వార్డెన్స్ రజని, శైలజ, సులోచన, బచ్పన్ బచావో ఆందోళన ఎన్జీవో మౌనిక మరియు పిల్లలు పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్



మనగళం, నంద్యాల : రీ సర్వే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శక సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రెవెన్యూ క్లినిక్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం – పీజీఆర్ఎస్), రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, మ్యుటేషన్లు, ల్యాండ్ క్లాసిఫికేషన్, జీరో నంబర్ ఖాతాలు, జీరో ఎక్స్టెంట్ ఖాతాలు, జాయింట్ ఎల్పిఎంలు, రీ సర్వే, వెబ్ల్యాండ్ పోర్టింగ్, వాటర్ ట్యాక్స్ తదితర కీలక రెవెన్యూ అంశాలపై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీసీఎల్ఏ, స్పెషల్ సీఎస్ జయలక్ష్మితో కలిసి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ) సాయిప్రసాద్ అధ్యక్షత వహించారు. నంద్యాల జిల్లా నుంచి కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తదితర అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రీ సర్వేకు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ప్రజలకు మరింత సానుకూల దృక్పథంతో వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రెవెన్యూ సేవల నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## పోస్టర్లను ఆవిష్కరించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి




మన గళం బనగానపల్లె నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ఎర్రమల కొండల్లో వెలసిన మహిమాన్విత శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం శివదీక్ష మాలధారణ ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్నాయి ఈ మేరకు శివ దీక్ష మహోత్సవాల గోడపత్రికలను నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల రెడ్డి దంపతులు ఆవిష్కరించారు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాలరెడ్డి 33 ఏళ్ల క్రితం శివదీక్ష స్వీకరించి ప్రారంభించిన ఈ దీక్షలు ప్రతి ఏటా పుష్య మాసంలో ప్రారంభమై మండల కాలం 41 రోజుల పాటు దీక్షలు కొనసాగి మహాశివరాత్రి మరుసటిరోజు ముగుస్తాయి ఈ నెల 8 న మండల దీక్ష కాలం (41 రోజులు), ఫిబ్రవరి 28 న అర్ధం మండల (21 రోజులు)దీక్ష, ఫిబ్రవరి 7 న ఏకాదశాహ్నికమ్ (11రోజులు) మాలధారణ స్వీకార కార్యక్రమాలు ఉంటాయని మాజీ ఎమ్మెల్యే కాటసాని అన్నారు ఫిబ్రవరి 18న శివదీక్ష విరమణ పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు శివ దీక్ష స్వీకరించువారు ఆకుపచ్చ వర్ణ వస్త్రములు ధరించి దీక్షా నియమాలు పాటించాలని అన్నారు శివదీక్ష స్వీకరించిన వారికి శ్రీస్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు శివదీక్ష స్వాములకు శ్రీ ఉమామహేశ్వర స్వామి నిత్యాన్నదాన సంస్థ అన్నదాన వితరణ సదుపాయం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారుం

## సరిహద్దులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటు

**– జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



మనగళం, కర్నూలు సిటీ : సరిహద్దు రాష్ట్రాల నుండి జిల్లాలోకి అక్రమంగా పెట్రోలియం రవాణా కాకుండా కట్టడి చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అక్రమ పెట్రోలియం రవాణా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రొటెక్షన్ కమిటీతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి అక్రమంగా, అనుమతి లేకుండా పెట్రోలియంను తరలించి ఇక్కడ విక్రయిస్తున్నారన్నారు. కర్ణాటకలో ధరలు తక్కువగా ఉండటం వల్ల ఇలా చేస్తున్నారని, దీనివల్ల రాష్ట్రానికి పన్ను ఆదాయం తగ్గడమే కాకుండా సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. దీనిని అరికట్టడానికి సివిల్ సప్లైస్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జాయింట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత కమిటీలో రవాణా శాఖ, లీగల్ మెట్రాలజీ శాఖ, సివిల్ సప్లైస్ శాఖ, కమర్షియల్ టాక్స్ శాఖ లు నాలుగు విభాగాలుగా కలిసి పనిచేస్తాయన్నారు. ఈ బృందాలు సంయుక్తంగా వారానికి రెండు సార్లు తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ బృందాలను ఆదేశించారు. లీగల్ మెట్రాలజీ వారు స్టాంపింగ్ మరియు కాలిబ్రేషన్ సరిగ్గా ఉన్నాయో లేదో చూడాలి, అలాగే సివిల్ సప్లైస్ నిబంధనల ప్రకారం వాహన రిజిస్ట్రేషన్ మరియు సంబంధిత పత్రాలను తనిఖీ చేయాలన్నారు. ఏవైనా అక్రమాలు జరిగితే కేసులు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిటిసి శాంత కుమారి, కమర్షియల్ టాక్స్ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు, ఆయిల్ కంపెనీ మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## అభివృద్ధి పేరుతో అప్పులు రేపటి తరాలకు భారం కాదా?

అభివృద్ధి అనేది ప్రతి ప్రభుత్వానికి తప్పనిసరి లక్ష్యం. దేశం ముందుకు సాగాలంటే రహదారులు, వంతెనలు, పోర్టులు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్రాజెక్టులు అవసరమే. కానీ ఈ అభివృద్ధి మొత్తం అప్పుల మీద ఆధారపడితే, అది నిజమైన ప్రగతేనా? లేక భవిష్యత్తును తాకట్టు పెట్టి సాధించిన తాత్కాలిక వెలుగేనా? అనే ప్రశ్నలు ఈరోజు మరింత బలంగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే నేటి పాలకులు తీసుకుంటున్న ఆర్థిక నిర్ణయాల ప్రభావం రేపటి తరాలపై తీవ్రంగా పడే అవకాశం ఉంది.– అభివృద్ధి అవసరమేడ కానీ అప్పుల పరిమితి ఎక్కడ?ప్రభుత్వాలు అప్పులు చేయడం తప్పు కాదు. దేశ ఆర్థిక వ్యవస్థలో అప్పులు ఒక సాధన మాత్రమే. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం పరిమితంగా ఉన్నప్పుడు, భారీ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చేందుకు అప్పులు అవసరం అవుతాయి. కానీ సమస్య అప్పులు చేయడంలో కాదు, వాటిని ఎలా వినియోగిస్తున్నామనే విషయంలో ఉంది. ఉత్పాదక రంగాల్లో పెట్టుబడులు పెడితే, అవి భవిష్యత్తులో ఆదాయాన్ని సృష్టిస్తాయి. అప్పుడు అప్పులు భారంగా కాకుండా బలంగా మారతాయి. కానీ రాజకీయ ప్రయోజనాల కోసం, తాత్కాలిక ప్రజాదరణ కోసం చేసిన ఖర్చులు అప్పులను ప్రమాదకరంగా మారుస్తాయి.ఈరోజు మనం చూస్తున్న అభివృద్ధి పనుల్లో ఎన్ని నిజంగా ఆదాయం తెచ్చిపెడుతున్నాయి? ఎన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయి? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేవు. అప్పులు తీసుకుని ప్రారంభించిన ప్రాజెక్టులు అర్ధాంతరంగా ఆగిపోతే, లేదా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోతే, ఆ భారమంతా ప్రజల మీదే పడుతుంది. అభివృద్ధి పేరుతో తీసుకున్న అప్పులు చివరికి అభివృద్ధినే అడ్డుకునే పరిస్థితి వస్తోంది.– వడ్డీ చక్రంలో చిక్కుకున్న ప్రభుత్వాలుఅప్పులతో వచ్చే మరో పెద్ద సమస్య వడ్డీ భారం. ప్రభుత్వం తీసుకున్న ప్రతి అప్పుకు వడ్డీ చెల్లించాల్సిందే. ఈ వడ్డీ చెల్లింపుల కోసం మరిన్ని అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఫలితంగా ఒక దుష్చక్రం ఏర్పడుతుంది. ప్రభుత్వ బడ్జెట్‌లో పెద్ద భాగం వడ్డీ చెల్లింపులకే వెళ్తుంది. దీంతో విద్య, ఆరోగ్యం, సంక్షేమం వంటి కీలక రంగాలకు కేటాయింపులు తగ్గిపోతున్నాయి.ఈ పరిస్థితి కొనసాగితే, అభివృద్ధి కోసం తీసుకున్న అప్పులే సామాజిక అభివృద్ధిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, గ్రామీణ మౌలిక వసతులు నిర్లక్ష్యానికి గురవుతాయి. ప్రజల జీవితాల్లో నాణ్యత పెరగకపోతే, రహదారులు ఎంత మెరుగ్గా ఉన్నా, ఆ అభివృద్ధి అర్థం ఏమిటనే ప్రశ్న తలెత్తుతుంది.– పన్నుల రూపంలో రేపటి యువతపై భారంఅప్పుల భారాన్ని చివరికి ఎవరు మోస్తారు? ప్రజలే. నేటి పన్ను చెల్లింపుదారులతో పాటు రేపటి యువత కూడా ఈ అప్పుల భారాన్ని మోయాల్సి ఉంటుంది. ఉద్యోగాలు సరిగా సృష్టించకుండా, ఆదాయ మార్గాలు పెంచకుండా, పన్నుల భారం పెంచితే యువతలో నిరాశ పెరుగుతుంది. ఇది సామాజిక అసంతృప్తికి దారి తీస్తుంది.భవిష్యత్తులో పుట్టబోయే తరాలు కూడా నేటి అప్పులకు బాధ్యత వహించాల్సి రావడం ప్రజాస్వామ్యంలో పెద్ద విరోధాభాసం. వారు ఓటు వేయలేదు, నిర్ణయాలు తీసుకోలేదు, కానీ వారి మీద అప్పుల భారాన్ని మోపుతున్నాం. ఇది నైతికంగా కూడా సమంజసం కాదనే వాదన బలపడుతోంది. అభివృద్ధి అంటే భవిష్యత్తుకు అవకాశాలు ఇవ్వడం గానీ, భవిష్యత్తును బందీ చేయడం కాదు.– పారదర్శకత, బాధ్యత ఇదే మార్గంఅప్పులు పూర్తిగా తప్పించుకోవడం సాధ్యం కాకపోవచ్చు. కానీ వాటిని పారదర్శకంగా, బాధ్యతతో వినియోగించడం మాత్రం తప్పనిసరి. ఎంత అప్పు తీసుకుంటున్నాం, ఏ ప్రాజెక్టులకు ఖర్చు చేస్తున్నాం, దాని వల్ల ఎంత ఆదాయం వస్తుందిఈ వివరాలు ప్రజలకు స్పష్టంగా తెలియాలి. అప్పులు ప్రజాధనం. వాటిని ప్రభుత్వాలు తమ ఇష్టానుసారం ఖర్చు చేసే హక్కు లేదు.దీర్ఘకాల దృష్టితో తీసుకునే నిర్ణయాలే నిజమైన అభివృద్ధికి పునాది వేస్తాయి. ఉపాధి సృష్టి, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో పెట్టుబడులు పెడితే అప్పులు భవిష్యత్తులో బలంగా మారతాయి. లేనిపక్షంలో అవే గొలుసుల్లా మారి రేపటి తరాల కాళ్లకు బిగుసుకుంటాయి.అంతిమంగా ఒక ప్రశ్న మిగులుతుందినేడు కనిపించే అభివృద్ధి వెలుగు, రేపటి తరాలకు చీకటిగా మారుతుందా? అప్పులతో సాధించిన ప్రగతి నిజమైన ప్రగతేనా? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పాలకులే కాదు, ప్రజలూ కూడా. ఎందుకంటే అప్పుల భారాన్ని మోయేది చివరికి దేశ భవిష్యత్తే.అభివృద్ధి అనేది ప్రతి ప్రభుత్వానికి తప్పనిసరి లక్ష్యం. దేశం ముందుకు సాగాలంటే రహదారులు, వంతెనలు, పోర్టులు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్రాజెక్టులు అవసరమే. కానీ ఈ అభివృద్ధి మొత్తం అప్పుల మీద ఆధారపడితే, అది నిజమైన ప్రగతేనా? లేక భవిష్యత్తును తాకట్టు పెట్టి సాధించిన తాత్కాలిక వెలుగేనా? అనే ప్రశ్నలు ఈరోజు మరింత బలంగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే నేటి పాలకులు తీసుకుంటున్న ఆర్థిక నిర్ణయాల ప్రభావం రేపటి తరాలపై తీవ్రంగా పడే అవకాశం ఉంది.– అభివృద్ధి అవసరమేడ కానీ అప్పుల పరిమితి ఎక్కడ?ప్రభుత్వాలు అప్పులు చేయడం తప్పు కాదు. దేశ ఆర్థిక వ్యవస్థలో అప్పులు ఒక సాధన మాత్రమే. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం పరిమితంగా ఉన్నప్పుడు, భారీ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చేందుకు అప్పులు అవసరం అవుతాయి. కానీ సమస్య అప్పులు చేయడంలో కాదు, వాటిని ఎలా వినియోగిస్తున్నామనే విషయంలో ఉంది. ఉత్పాదక రంగాల్లో పెట్టుబడులు పెడితే, అవి భవిష్యత్తులో ఆదాయాన్ని సృష్టిస్తాయి. అప్పుడు అప్పులు భారంగా కాకుండా బలంగా మారతాయి. కానీ రాజకీయ ప్రయోజనాల కోసం, తాత్కాలిక ప్రజాదరణ కోసం చేసిన ఖర్చులు అప్పులను ప్రమాదకరంగా మారుస్తాయి.ఈరోజు మనం చూస్తున్న అభివృద్ధి పనుల్లో ఎన్ని నిజంగా ఆదాయం తెచ్చిపెడుతున్నాయి? ఎన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయి? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేవు. అప్పులు తీసుకుని ప్రారంభించిన ప్రాజెక్టులు అర్ధాంతరంగా ఆగిపోతే, లేదా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోతే, ఆ భారమంతా ప్రజల మీదే పడుతుంది. అభివృద్ధి పేరుతో తీసుకున్న అప్పులు చివరికి అభివృద్ధినే అడ్డుకునే పరిస్థితి వస్తోంది.– వడ్డీ చక్రంలో చిక్కుకున్న ప్రభుత్వాలుఅప్పులతో వచ్చే మరో పెద్ద సమస్య వడ్డీ భారం. ప్రభుత్వం తీసుకున్న ప్రతి అప్పుకు వడ్డీ చెల్లించాల్సిందే. ఈ వడ్డీ చెల్లింపుల కోసం మరిన్ని అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఫలితంగా ఒక దుష్చక్రం ఏర్పడుతుంది. ప్రభుత్వ బడ్జెట్‌లో పెద్ద భాగం వడ్డీ చెల్లింపులకే వెళ్తుంది.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం




మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.01.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజా దికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. ఈ ఉదయం సాక్షి గణపతి స్వామి వారికి పంచా మృతాలతోనూ, పలు ఫలో దకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (06.01.2026) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ప్రారంభంలో ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట ముకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపులో కుడివైపున దక్షుడు, ఎడమవైపున భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం మంగళవారం మరియు షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (06.01.2026) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగి పోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశంశాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## కానాలగ్రామంలో ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు



మనగళం, సంజామల : కానాల గ్రామంలోని శ్రీ శివరామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం శ్రీమద్రామాయణం గురించి ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్య తృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనం, స్థానిక భజన మండలి చేసిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించినవి. ఈ కార్యక్రమాలు శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం ధార్మిక ప్రవచనాలు మరియు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారమండలి సభ్యులు పులి గోవర్ధన్ రెడ్డి, భజన మండలి సభ్యులు ముడియం కృష్ణుడు, ఎద్దుల రామకృష్ణుడు, బయటపాటి తిరుపాలు, బొడ్డుమీద నాగన్న, బత్తుల బాలతిమ్మయ్య, గడ్డం రాజా, తలారి మురళి, ధన్నవాడ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా టీటీడీ కళ్యాణమండపం వేలంపాట





మన గళండోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామపంచాయతీ పరిధిలోని నిర్మించినకళ్యాణ మండపము నకు ఈరోజు మంగళవారం దేవదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి కే శ్రీనివాసులు గ్రేడ్ 1 అధికారి ఆధ్వర్యంలోవేలంపాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో కళ్యాణమండపమునకు ఆదాయము. రూ.8.70.000.00. అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బై వేల రూపాయల నంద్యాల జిల్లా డోన్ మండలం ఉడుములపాడు గ్రామంలో ఉండే వేణుగోపాలస్వామి దేవస్థానం చెందిన స్వామి మాన్యాలు మొదలగు వాటి కోసం 06.01.2025 వ తేదిన ఉదయము 11.00. 10 గంటలకు సదరు కళ్యాణమండపం నుండి దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో మొదటిసారిగా బహిరంగ వేళము జరపగా ఒ. వెంకటేష్ కుమారుడు ఒ. ప్రసాద్ కలచట్ల గ్రామము ప్యాపిలి మండలము వారు హెచ్చుపాకదారినిగా వేలంపాటయందు పాల్గొన్నారు. వేలం నందు 14 మంది లక్ష రూపాయలు ప్రకారము చెల్లించి వేలం నందు పాల్గొన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ ఇంతియాజ్ భాష ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో పి హనుమంతరావు బి చంద్రశేఖర్ రెడ్డి టీ మద్దిలేటి పి బాల చెంచన్న వై బ్రహ్మానందరెడ్డి బి రమణ మరియు ఉడుమలపాడు సర్పంచు రాధా రామంజి పోలీస్ సిబ్బంది గోకారి హోంగార్డు తదితరులు పాల్గొన్నారు.

# 12 నుంచి మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు



మనగళం శ్రీశైలం c జనవరి 12 నుండి 18 వరకు మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు.c బ్రహ్మోత్సవాలలో లోకకార్యర్థమై విశేష పూజలు, వాహన సేవలు, హోమాలు, జపాలు, పారాయణలు.c జనవరి 15 సంక్రాంతి రోజున బ్రహోత్సవ కల్యాణం.c బ్రహోత్సవ కల్యానోత్సవానికి చెంచుగిరిజనులకు ప్రత్యేక ఆహ్వానం. మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని జనవరి 12వ తేదీ నుండి 18 తేదీ వరకు హో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పంచాహ్నికదీక్షతో ఏడురోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 18వ తేదీన ముగియనున్నాయి. సంప్రదాయాన్ని అనుసరించి శ్రీ మల్లికార్జునస్వామివారికి ఏటా రెండుసార్లు అనగా మకర సంక్రమణం సందర్భంగా సంక్రాంతిబ్రహ్మోత్సవాలు మరియు మహాశివరాత్రి సందర్భంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఈ బ్రహ్మోత్సవాల ప్రారంభంగా 12.01.2026ఉదయం గం. 9.15 లకు శ్రీస్వామివారి యాగశాల ప్రవేశ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. సంకల్ప పఠనం తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడుతుంది. గణపతి పూజ తరువాత వృద్ధి, అభ్యుదయాల కోసం స్వస్తి పుణ్యాహవాచనం జరిపించబడుతుంది. ఈ కార్యక్రమాల తరువాత బ్రహ్మోత్సవ నిర్వహణకు ఆధ్వర్యం వహించే శివపరివార దేవుడైన చండీశ్వరునికి విశేషపూజలు జరిపించబడతాయి. అనంతరం కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండదీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, మండపారాధనలు, కలశస్థాపన, పంచావరణార్చనలు, జపానుష్ఠానములు, పారాయణలు నిర్వహించ బడతాయి. 12వ తేదీ సాయంకాలం 5.00 గంటల నుండి అంకురారోపణ, అగ్నిప్రతిష్ఠాపనల కార్యక్రమాలు జరిపించబడుతాయి. తరువాత సాయంత్రం 7.00గంటల నుండి ధ్వజారోహణ, ధ్వజపటావిష్కరణ ఆయా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ముక్కోటిదేవతలను, సకల సృష్టిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకుగాను ఈ ధ్వజారోహణ కార్యక్రమం జరిపించబడుతుంది. బ్రహ్మోత్సవాలలో భాగంగానే ప్రతిరోజు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం, చండీహోమం, నిత్యహవనాలు జరిపించబడతాయి. బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు నుండి అనగా 13వ తేది నుండి శ్రీస్వామిఅమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించబడుతాయి. 15వ తేదీ మకరసంక్రాంతి రోజున బ్రహ్మోత్సవ కల్యాణం జరిపించబడుతుంది. 17వ తేదీ ఉదయం యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం నిర్వహించబడుతాయి. సాయంత్రం సదస్యం, నాగవల్లి, ధ్వజావరోహణ నిర్వహించబడుతాయి. బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన 18వ తేదీ రాత్రి జరిగే పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవలతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.తేది వాహన సేవ / విశేష కార్యక్రమము12.01.2026 అంకురార్పణ, ధ్వజారోహణ13.01.2026 భృంగివాహనసేవ14.01.2026 కైలాసవాహనసేవ 15.01.2026 నందివాహనసేవ , బ్రహ్మోత్సవ కల్యాణం16.01.2026 రావణవాహనసేవ,17.01.2026 పూర్ణాహుతి, త్రిశూలస్నానం, సదస్యం,నాగవల్లి, ధ్వజావరోహణ18.01.2026 అశ్వవాహన సేవ ( ఆలయ ఉత్సవం)పుష్పోత్సవం, శయనోత్సవం కాగా సంక్రాంతి రోజున (జనవరి 15 జరిగే బ్రహోత్సవాలలో కల్యాణానికి చెంసుగిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానిచడశీ జరుగుతోంది. కొన్ని ఆర్జిత సేవలు నిలుపుదల ఉత్సవాల సందర్భంగాఈ నెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆర్జిత ప్రత్యక్ష మరియు పరోక్షసేవలైన రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, గణపతి హోమం, (పరోక్షసేవ) శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కల్యాణం మరియు శ్రీ స్వామిఅమ్మవార్లకల్యాణం, ఉదయాస్తమానసేవ, ప్రాత:కాలసేవ, ప్రదోషకాలసేవ, ఏకాంతసేవలను నిలపుదల చేయబడ్డాయి.

## నేల మీద పడుకుంటే ఇన్ని లాభాలా..!



హైదరాబాద్ , మన గళం : **ఆరోగ్యం :**గతంలో ఎక్కువమంది నేల మీద చాపలు బంతలు పరుచుకొని నిద్రించేవారు.. కానీ ఈ మధ్యకాలంలో మెత్తటి బెడ్లపైన పడుకుంటే హాయిగా నిద్ర పడుతుందని చాలామంది వీటి మీద నిద్రిస్తూ ఉన్నారు.అయితే ఇందుకోసం కొన్ని వేలకు వేలు ఖర్చుపెట్టి మరి బెడ్స్ ని కొనుగోలు చేస్తూ ఉన్నారు. కానీ బెడ్ పైన కంటే నేలపైన పడుకుంటేనే చాలా మేలు జరుగుతుందని పలువురు వైద్యులు సైతం తెలియజేస్తున్నారు. సాధారణంగా భుజం నొప్పి లేదా కండరాలను నొప్పితో ఇబ్బంది పడేవారు నేలపైన పడుకోవాలని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. నిద్ర సమస్యలు ఉన్నవారు కూడా స్లీపింగ్ స్టైల్స్ ని కూడా మార్చుకోవాల్సి ఉంటుందట. వెన్ను నొప్పితో ఇబ్బంది పడేవారు నేల మీద పడుకోవడం మంచిదని తెలియజేస్తున్నారు.. అయితే మెత్తటి పరుపు పైన పడుకోవడం వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతాయని తెలుపుతున్నారు. నేల మీద పడుకుంటే వెన్ను నొప్పికి సైతం పెట్టవచ్చని.. అంతేకాకుండా హిప్లెక్సర్లు సైతం ఉపశమనం లభిస్తుందని దీనివల్ల నడుము నొప్పి కూడా తగ్గిపోతుందని తెలిపారు. సాధారణంగా ఉదయం లేవగానే చాలామంది కాసేపు కూర్చోకుండా లేస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆఫీసులో చాలా గంటల తరబడి కూర్చునేవారు.. మెడ నడుము నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు.. ఇలాంటివారు నేల మీద పడుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది. నేలపైన నిటారుగా పడుకుంటే నడుము నొప్పి మెడ నొప్పి వంటివి తగ్గిపోతాయట. పనిలో ఒత్తిడి జీవన విధానంలో మార్పుల వల్ల నిద్రలేని సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటే నేల మీద పడుకోవడం వల్ల అలాంటి ఒత్తిడి తగ్గి మంచి సుఖ నిద్ర పడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే రక్తపోటు సమస్యతో ఇబ్బంది పడే వారికి కూడా ఇది చాలా ఫలితాన్ని అందిస్తుందట.

## వీటిని తింటే మెదడు దెబ్బతినడం ఖాయం?



హైదరాబాద్ , మన గళం : **ఆరోగ్యం :** మన బాడీలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో మెదడు మొదటి ప్లేసులో ఉంటుంది.దానిని ఆరోగ్యంగా ఉంచడానికి ఖచ్చితంగా సరైన పోషకాహారం అవసరం.నిజానికి మెదడు మన తలభాగంలో కపాలంతో రక్షించబడి ఉంటుంది.మన జ్ఞానేంద్రియాలన్నింటికి మెదడు ఎంతో ముఖ్యమైన కేంద్రం.అన్ని అవయవాల్లో మెదడు చాలా స్పెషల్.ఎందుకంటే మెదడుకు తనంతట తానే సొంతంగా మరమ్మతులు చేసుకునే గుణం ఉటుంది. ఇంకా మనం ఏం చేయాలన్నా.. తినాలన్నా కూడా మెదడు ఆజ్ఞతోనే జరుగుతుంది. మన మెదడు బలంగా ఉంటేనే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అందుకే మిగిలిన శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ, మెదడును పట్టించుకోకపోతే అంతా వ్యర్థమే.. ఏమి ఉపయోగం ఉండదు.అయితే, మన మెదడుకు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని ఆహారాలు సహాయపడతాయి.వీటి వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కానీ.. కొన్ని ఆహారాలు మాత్రం మెదడుకు ఖచ్చితంగా తీవ్ర హాని కలిగిస్తాయి.అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.కొందరు టీ,కాఫీని కూడా ఎక్కువగా తీసుకుంటారు. ఎందుకంటే ఈ రెండిరటిలోనూ పెద్ద మొత్తంలో కెఫిన్ ఉంటుంది. ఇది నేరుగా నాడీ కణాలను ప్రభావితం చేస్తుంది. నిద్రను దూరం చేయడానికి సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలంలో మెదడుకు మంచిది కాదు.ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం, అధిక రక్తపోటు, గుండెపోటు బాధితులుగా మారతారు. అంతేకాకుండా, ఆయిల్ ఫుడ్ కూడా మన మెదడుకు హాని చేస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, వేయించిన ఆహారాలు, డాల్డా వంటి అధిక మొత్తంలో నూనె, కొవ్వు ఉన్న ఆహారాలు మెదడు ఆరోగ్యానికి హానికరం.ఇంకా అలాగే పంచదార లేదా తీపి పదార్థాలు అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉందని మనం తరచుగా చెబుతుంటాం. కానీ మితిమీరిన తీపి పదార్థాలు తినడం మెదడుకు మంచిది కాదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది ఇన్సులిన్ నిరోధకతను కలిగించడమే కాకుండా మెదడుకు గణనీయమైన నష్టాన్ని కూడా కలిగిస్తుంది.చాలా మంది వేగంగా తింటారు. అయితే వేగంగా తినడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, మెదడుకు సరైన మొత్తంలో న్యూరోట్రాన్స్‌మిటర్లు అందవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పైగా ఇది పొగాకును ఎక్కువగా తీసుకున్న దానికంటే హానికరం.. అతివేగంగా తినడం, ధూమపానం రెండూ కూడా మన జ్ఞాపకశక్తిని కోల్పోయేలా చేస్తాయి.

## తమలపాకే కదా అని పారేస్తున్నారా?



హైదరాబాద్ , మన గళం : **ఆరోగ్యం :**తమలపాకును ఈ రోజుల్లో చాలా మంది వాడుతున్నారు. పూజలు చేస్తున్న చాలా మంది తాంబూలం ఇస్తే కచ్చితంగా తమలపాకు ఉంటుంది. కానీ ఈ తమలపాకును పారేసే వారే ఎక్కువ. మరో ముఖ్య విషయం ఏంటంటే.. భోజనం చేసిన తర్వాత పాన్ తినడానికి ఇష్టపడే వారు ఎందరో ఉన్నారు. ఆహారం జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది. తమలపాకు నీల్లు చాలా మంచివి అని చెబుతున్నారు నిపుణులు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందట. తమలపాకు నీరు జలుబు, దగ్గుకు మేలు చేస్తుంది. మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి.. ఇంతకీ అవేంటంటే.. 3-4 తమలపాకును నీటిలో కడిగి మూడు గ్లాసుల నీటిలో మరిగించాలి. నీరంతా మరిగి ఒక గ్లాస్ నీరు అయినప్పుడు చల్లార్చి రోజుకు రెండు మూడు సార్లు తాగాలి. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి అంటున్నారు నిపుణులు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో తోడ్పడుతాయి. అందుకే ఈ వ్యాధి ఉన్నవారు ఈ నీటిని తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఈ రోజుల్లో మలబద్ధకం సమస్యతో బాధ పడే వారు ఎక్కువగా ఉన్నారు. ఈ సమస్య ఉన్నవారికి కూడా తమలపాకు వాటర్ మంచి ప్రయోజనాలను అందిస్తుంది.యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు పుష్కలంగా ఉన్న తమలపాకు నీరు దగ్గు, పిత్త దోషాలను నయం చేయడంలో మంచి ఔషధం. గొంతు వాపును, ఛాతీలో పేర్కొని పోయిన కఫాన్ని తొలగిస్తుంది. వాంతులు, విరేచనాలు, వికారం వంటి సమస్యలు ఉంటే కూడా తమలపాకు నీరు చాలా ఉపయోగపడుతాయి. తమలపాకు నీరు జీర్ణ శక్తిని సమతుల్యంగా ఉంచడంలో తోడ్పడుతుంది. ఈ నీటి వల్ల జీర్ణ శక్తి ఆరోగ్యంగా ఉంటుంది.తమలపాకు వాటర్ తో చెడు వాసన కూడా దూరం అవుతుంది. దీనితోపాటు దంతాలను కూడా శు భ్రపరుస్తుంది. మరి తెలుసుకున్నారు కదా తమలపాకు నీటి వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో.. ఇంకెందుకు ఆలస్యం ఈ సారి ఓసారి ట్రైం చేయండి. కానీ జాగ్రత్త సుమ. కొత్తగా ఏది ట్రైం చేసినా కాస్త క్షుణ్ణంగా పరిశీలించాల్సిందే.

బుధవారం
07 - 01 - 2026
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు... మీనాక్షి చౌదరి..

హైదరాబాద్ , మన గళం : టాలీవుడ్‌లో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి ఈ సంక్రాంతికి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన అనగనగా ఒక రాజు సినిమా జనవరి 14న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొనగా, ప్రమోషన్లలో భాగంగా మీనాక్షి ఇచ్చిన ఇంటర్వ్యూలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆమె తన కెరీర్ ఎంపికలు, తనపై వస్తున్న రూమర్స్‌పై పూర్తి స్థాయిలో స్పందించారు.ఇటీవల లక్కీ భాస్కర్ సినిమా తర్వాత తల్లి పాత్రలు చేయనని మీనాక్షి అన్నారంటూ ప్రచారం జరగడాన్ని ఆమె ఖండించారు. తాను ఎక్కడా అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తన మాటలను వక్రీకరించి రూమర్స్ సృష్టించడం బాధ కలిగిస్తోందని తెలిపారు. తాను ఎప్పుడూ కథకు, పాత్రకు ప్రాధాన్యం ఇస్తానని, కథ బలంగా ఉంటే హీరోయిన్ అయినా, సహాయక పాత్ర అయినా, క్యారెక్టర్ రోల్ అయినా చేయడానికి సిద్ధమేనని స్పష్టం చేశారు. పాత్ర పేరు లేదా స్క్రీన్ టైమ్ కంటే కథలో ఆ పాత్ర ప్రాధాన్యమే తనకు ముఖ్యమని చెప్పారు.అలాగే తన పెళ్లి గురించి సోషల్ మీడియాలో, కొన్ని మీడియా వేదికల్లో వస్తున్న వార్తలపై కూడా మీనాక్షి క్లారిటీ ఇచ్చారు. తాను ప్రస్తుతం పెళ్లి చేసుకునే ఆలోచనలో లేనని, తన పేరుతో వస్తున్న ప్రేమ, డేటింగ్, పెళ్లి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. ఇలాంటి రూమర్స్ విని అలసిపోయానని, వ్యక్తిగత జీవితంపై అనవసర ప్రచారాన్ని నమ్మొద్దని ఆమె కోరారు. ప్రస్తుతం తన పూర్తి దృష్టి సినిమాలపైనే ఉందని, మంచి కథలు, మంచి పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రావడమే తన లక్ష్యమని మీనాక్షి వెల్లడించారు. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న అనగనగా ఒక రాజు తన కెరీర్‌లో మరో మంచి మైలురాయిగా నిలుస్తుందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు.



# ప్యారిస్ ఐకానిక్ థియేటర్‌లో వారణాసి గ్లింప్స్..




హైదరాబాద్,మన గళం : ధిసూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసి చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమా భారతీయ సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లబోతోందన్న అభిప్రాయం ఇప్పటికే బలంగా వినిపిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్ అరుదైన ఘనతను సాధించడం ఆ అంచనాలను మరింత పెంచింది.ప్రపంచ సినీ అభిమానులకు ప్రత్యేక గుర్తింపు ఉన్న ప్యారిస్ నగరంలోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో వారణాసి గ్లింప్స్‌ను ప్రదర్శించారు. సాధారణంగా ఈ థియేటర్‌లో అంతర్జాతీయ స్థాయి భారీ చిత్రాల టీజర్లు మాత్రమే ప్రదర్శించబడుతుంటాయి. అలాంటి ప్రతిష్ఠాత్మక వేదికపై ఒక భారతీయ సినిమా గ్లింప్స్ ప్రదర్శించబడటం సినీ చరిత్రలోనే అరుదైన ఘటనగా మారింది. ఈ కార్యక్రమంలో ప్రదర్శితమైన తొలి భారతీయ చిత్రంగా వారణాసి నిలవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో కనిపించిన విజువల్స్, విస్తృతమైన కథా పరిధి, రాజమౌళి ప్రత్యేక శైలి ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అదే గ్లింప్స్ అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించబడటంతో ఈ సినిమా నిజమైన ప్రపంచస్థాయి చిత్రం అన్న ముద్ర పడింది. ఈ ప్రదర్శనపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ ఇది కేవలం ఆరంభం మాత్రమేనని స్పష్టం చేసింది.వారణాసి చిత్రంతో మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ ప్రేక్షకుల ముందుకు రానుంది. యాక్షన్, అడ్వెంచర్, మిథికల్ అంశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నామని, 2027లో థియేటర్లలో అసలైన విజువల్ అనుభూతిని చూపిస్తామని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్యారిస్ వేదికగా మొదలైన ఈ హంగామా చూస్తుంటే రాబోయే రోజుల్లో భారతీయ సినిమా ప్రపంచాన్ని ఏ స్థాయిలో ఆశ్చర్యపరచబోతోందో అన్న ఉత్కంఠ అభిమానుల్లో పెరుగుతోంది.

# శిల్పాశెట్టి దంపతులకు మరో షాక్..




ముంబై 06-01-2026 మన గళం : బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్త వ్యాపారవేత్త రాజ్ కుంద్రాకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. బిట్‌కాయిన్ మోసం కేసులో రాజ్ కుంద్రాకు ముంబైలోని ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు సమన్లు జారీ చేసింది. జనవరి 19న కోర్టు ముందు హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది. రాజ్ కుంద్రాతో పాటు దుబాయ్‌కు చెందిన మరో వ్యాపారవేత్త రాజేశ్ సతీజాకు కూడా సమన్లు అందాయి.2017లో ముంబైకి చెందిన ఒక ప్రైవేట్ సంస్థ 'గెయిన్ బిట్‌కాయిన్' పేరిట పోంజీ పథకం నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బిట్‌కాయిన్‌లో పెట్టుబడి పెడితే నెలకు 10 శాతం లాభాలు వస్తాయని ఆశ చూపి మల్టీ లెవల్ మార్కెటింగ్ విధానంలో ఏజెంట్ల ద్వారా ముంబై, ఢిల్లీ నగరాల్లో అమాయకుల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఈడీ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ కేసులో చార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది.ఈ మోసం వెనుక ప్రధాన సూత్రధారి అమిత్ భరద్వాజ్ నుంచి రాజ్ కుంద్రా 285 బిట్‌కాయిన్లు తీసుకున్నట్లు ఈడీ పేర్కొంది. ఉక్రెయిన్‌లో బిట్‌కాయిన్ మైనింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన ప్రణాళికలు వేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ బిట్‌కాయిన్లు ఇప్పటికీ ఆయన వద్దనే ఉన్నాయని, వాటి మార్కెట్ విలువ సుమారు 150 కోట్ల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే గత ఏడాది అక్టోబర్‌లో రాజ్ కుంద్రాకు చెందిన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ముంబై జుహు ప్రాంతంలోని నివాసం, పావ్నా సరస్సు సమీపంలోని ఫామ్‌హౌస్‌ను ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసింది. ఈ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూ శిల్పాశెట్టి దంపతులు బాంబే హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# సంక్రాంతి బాక్సాఫీస్ వార్.. ఒకే రోజున నాలుగు మెగా ఈవెంట్లు..

హైదరాబాద్,మన గళం : సంక్రాంతి సీజన్ వచ్చిందంటే టాలీవుడ్‌లో పోటీ మామూలుగా ఉండదు. ఈసారి ఆ పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది. మార్కెట్ ఉన్న స్టార్ హీరోలతో పాటు పరభాషా హీరోల సినిమాలు కూడా బరిలో ఉండటంతో థియేటర్లు సందడితో నిండబోతున్నాయి. జనవరి 9 నుంచి 14 మధ్య ఐదు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతుండగా వాటి ప్రమోషన్లు కూడా అదే స్థాయిలో జోరుగా సాగుతున్నాయి. స్టార్ హీరోల చిత్రాలతో పాటు యువ హీరోల సినిమాలు కూడా పోటీ పడుతుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.ఈ క్రమంలో జనవరి 7 టాలీవుడ్ క్యాలెండర్‌లో ప్రత్యేక రోజుగా మారింది. ఒకే రోజున నాలుగు భారీ ప్రమోషనల్ ఈవెంట్లు జరగనుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. రెండు ట్రైలర్ విడుదల కార్యక్రమాలు, ఒక గ్రాండ్ ప్రీ రిలీజ్ వేడుక, మరో ప్రత్యేక ప్రమోషనల్ ఈవెంట్ ఒకే రోజున ప్లాన్ కావడం ఆసక్తికరంగా మారింది. సంక్రాంతి బరిలో ఉన్న సినిమాలన్నీ జనాలను ఆకట్టుకునేందుకు ట్రైలర్లు, పాటలు, భారీ ఈవెంట్లతో దూసుకుపోతున్నాయి.మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు చిత్రానికి జనవరి 7న హైదరాబాద్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. ఈ కార్యక్రమానికి మెగా విక్టరీ ప్రీ రిలీజ్ ఈవెంట్ అనే పేరు పెట్టారు. వేదిక వివరాలు ఇంకా వెల్లడించకపోయినా ఈ వేడుకపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే రోజు సాయంత్రం 4.05 గంటలకు రవితేజ నటించిన భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం జరగనుంది.అదే రోజు సాయంత్రం 6.04 గంటలకు నవీన్ పోలిశెట్టి నటించిన అనగనగా ఒక రాజు సినిమా ట్రైలర్ విడుదల ఈవెంట్ ప్లాన్ చేశారు. అంతేకాదు ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ సినిమా నుంచి కూడా అదే రోజు మరో ప్రత్యేక ప్రమోషనల్ కార్యక్రమం ఉండొచ్చన్న ప్రచారం వినిపిస్తోంది. ఒకే రోజున, అది కూడా కేవలం కొన్ని గంటల వ్యవధిలో ఇన్ని పెద్ద ఈవెంట్లు జరగడం టాలీవుడ్‌లో ఎప్పుడూ లేనంత హీట్‌ను క్రియేట్ చేస్తోంది. సంక్రాంతి బాక్సాఫీస్ పోటీలో ఎవరి వ్యూహం ఫలిస్తుందో, ప్రేక్షకుల హృదయాలను ఏ సినిమా గెలుచుకుంటుందో చూడాలి. జనవరి 7 తర్వాత టాలీవుడ్ సందడి మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.






Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.